# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ



కొండాపూర్ ఏప్రిల్ 03 ( విజయ క్రాంతి ) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు గురువారం కొండాపూర్ మండలం లో దొబ్బకుంట తండాలో రేషన్ దుకాణం లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు పేదలు కూడా సన్నబియ్యం తినాలి అనే ఉదేశ్యం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నదాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ మఱ్రి ప్రదీప్, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి కిషన్ నాయక్, డైరెక్టర్ సొమ్లు,జనరల్ సెక్రెటరీ జి నర్సింలు, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, నాగేష్ నాయక్, గోపాల్ యాదవ్, నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



కొండాపూర్ ఏప్రిల్ 03 ( విజయ క్రాంతి ) : కొండాపూర్ మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు 12 లక్షల 500, రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను సంగారెడ్డి జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ వై .ప్రభు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై. ప్రభు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అనేది పేదవారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ మఱ్రి ప్రదీప్, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి కిషన్ నాయక్, డైరెక్టర్ సొమ్లు,జనరల్ సెక్రెటరీ జి నర్సింలు, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, నాగేష్ నాయక్, గోపాల్ యాదవ్, నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ నూతన తాసిల్దార్ గా బి.అశోక్



కొండాపూర్ ఏప్రిల్ 03 ( విజయ క్రాంతి ) :సంగారెడ్డి జిల్లాలో 17 మంది తాసిల్దారు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇదివరకు కొండాపూర్ తాసిల్దారుగా విధులు నిర్వహించిన ఏ. అనిత ను వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరులో అవకతవకలకు చేసినందున జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆగ్రహం వ్యక్తం చేసి నారాయణఖేడ్ కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. కొండాపూర్ నూతన తాసిల్దారుగా బి. అశోక్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.